# ప్రగతి ప్రదాతకు కృతజ్ఞత చాటండి



మంథనిలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న పుట్ట మధూకర్

- కేసీఆర్ ఆశీర్వాద సభను జయప్రదం చేయండి
- నియోజకవరగ నలుమూల నుంచి పెద్దసంఖ్యలో తరలిరావాలి
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- సభాస్థలి వద్ద ఏర్పాట్ల పరిశీలన

మంథని, నవంబర్ 6: మంథనిలో మంగళవారం జరగనున్న బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. సోమవారం మంథని-గోదావరిఖని ప్రధాన రహదారి వెంట స్థానిక భారత్ పెట్రోల్ పంపు సమీపంలోని సభాస్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. పార్టీ శ్రేణులకు సూచనలు చేశారు. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తాను గతంలో ఎమ్మెల్యేగా, ప్రస్తుతం పెద్దపల్లి జడ్పీ చైర్మన్‌గా నియోజకవర్గ అభివృద్ధికి పెద్దమొత్తంలో నిధులు మంజూరు చేయించానని చెప్పారు. సీఎం కేసీఆర్ సైతం ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు పెద్దసంఖ్యలో ఆశీర్వాద సభకు హాజరై ప్రగతి ప్రదాతకు కృతజ్ఞత చాటాలని కోరారు. ప్రజలు మధ్యాహ్నం ఒంటిగంటలోపే సభవద్దకు చేరుకొనేలా చొరవచూపాలని సూచించారు. కాంగ్రెస్ మోసాలను నియోజకవర్గ ప్రజలు గమనించారని.. రానున్న ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల్లో ఎంతో విశ్వాసం ఉందన్నారు. రాష్ట్రంలో, మంథనిలో బీఆర్ఎస్ పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈసారి మంథనిలో ఓటింగ్ శాతం పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. అంతే కాకుండా నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం నుంచి నాలుగో సారి బరిలో నిలువడం మంథనిలో ఒక చరిత్ర అని అన్నారు. సీఎం కేసీఆర్ సభ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సభకు హాజయ్యే ప్రజలకు టెంట్లు, కుర్చీలు, కూలర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాగునీటి సదుపాయంతో పాటు భోజన సౌకర్యాన్ని కూడా కల్పించామన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్, కొత్త శ్రీనివాస్, తగరం శంకర్‌లాల్, ఎగోలపు శంకర్‌గౌడ్, ఆరెపల్లి కుమార్, సెగ్గెం రాజేష్, కావేటి సతీష్, శ్రీపతి బానయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ సభకు కదిలిరండి



పెద్దపల్లి: సభాస్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- నియోజకవర్గ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి వీందర్‌సింగ్‌తో కలిసి ఏర్పాట్ల పరిశీలన

పెద్దపల్లి, నవంబర్ 6: పెద్దపల్లి జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు నియోజకవర్గ ప్రజలు పెద్దసంఖ్యలో కదిలిరావాలని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా ఏర్పాటుతో పాటు అభివృద్ధికి పెద్దమొత్తంలో నిధులిచ్చిన ప్రగతి ప్రదాత సభను విజయవంతం చేసి కృతజ్ఞత చాటాలని కోరారు. సోమవారం సభాస్థలాలి వద్ద పెద్దపల్లి బీఆర్ఎస్ ఇన్‌చార్జి సర్ధార్ రవీందర్‌సింగ్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అక్కడే విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని 6 మండలాలు, 2 పట్టణాల్లోని ప్రజలు హాజరుకావాలని విజ్ఞప్తిచేశారు. పార్టీ నాయకులు ప్రజలందరూ మధ్యాహ్నం 3 గంటల్లోపే సభకు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థలాల్లోనే వాహనాలను నిలుపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ నజ్మీన్ సుల్తానామొబిన్, బీఆర్ఎస్ పట్టణాధ్యాక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కౌన్సిలర్లు, నాయకులు పూదరి చంద్రశేఖర్, పైడ రవి పద్మ, లైశెట్టి భిక్షపతి, గాదే మాధవి, పస్తం హన్మంతు, దేవనంది రమాదేవి, రమాదేవి శ్రీధ ర్, పెద్ద గీతాంజలి వెంకటేశ్, వునుకొండ సుజాత సునీల్, ఫహీం, జావిద్, తబ్రేజ్, చొప్పరి వంశీ, గండు రంగయ్య, తాళ్ల కల్యాణ్, కుక్క కనకరాజు, కమ టం శ్రీధర్, కాసుపాక వాసు, బొడ్డుపల్లి రమేష్, పూర్ణాచారి, చంద్రశేఖర్, మధు పాల్గొన్నారు.

# పన్ను మాఫీ ఘనత బీఆర్ఎస్‌దే

- కేసీఆర్ పాలనలోనే లారీల యజమానులకు న్యాయం
- మళ్లీ గెలిపిస్తే అండగా ఉంటా
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- 'ఖని'లో లారీ యజమానుల ఆత్మీయ సమ్మేళనం



గోదావరిఖని : కేబుల్ ఆపరేటర్ల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 6: లారీలకు పన్ను మాఫీ చేసిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ గుర్తుచేశారు. సమైక్య రాష్ట్రంలో అష్టకష్టాలు పడ్డ వారికి సీఎం కేసీఆర్ పాలనలోనే న్యాయం జరిగిందని చెప్పారు. సోమవారం ఖనిలోని గంగానగర్ స్వాగత్ గార్డెన్స్‌లో లారీ యాజమానుల సంఘం సభ్యులు, అడ్డగుట్టలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి కళాకారులు, కేబుల్ టీవీ ఆపరేటర్లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి లారీలకు ఆర్ఎఫ్‌సీఎల్‌లో ప్రథమంగా లోడింగ్ అవకాశం కల్పించామని పేర్కొన్నారు. వకిల్‌పల్లి గని 7ఎల్ఈపీకు తమ నియోజకర్గ పరిధిలో లేనప్పటికీ మంత్రి, ఎంపీతో మాట్లాడి లోడింగ్‌కు అవకాశం కల్పించామన్నారు. సీఎం కేసీఆర్‌కు కవులు, కళాకారులంటే ఎంతో అభిమానమని చెప్పారు. సాంస్కృతిక సారథిని ఏర్పాటు చేసి వందలాదిమంది కళాకారులకు ఉద్యోగవకాశాలు కల్పించారని తెలిపారు. అభివృద్ధి చేస్తున్న తనపై ప్రతిపక్షాలు సోషల్‌మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండానికి మెడికల్ కాలేజీ తెచ్చానని, వందల కోట్లు మంజూరు చేయించి పట్టణాన్ని ప్రగతిలో ముందువరుసలో నిలిపానని పేర్కొన్నారు. కరోనా కాలంలో ఇక్కడి ప్రజల కోసం సేవాకార్యక్రమాలు చేపట్టానని చెప్పారు. గోదావరిఖనిలో కళాభవన్ నిర్మాణం కోసం కృషి చేయగా, కాంట్రాక్టర్ మృతితో పనులు ఆగిపోయాయన్నారు. అయినప్పటికీ తాత్కాలిక నిర్మాణం కోసం రూ. 10లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన వృద్ధ కళాకారులకు పెన్షన్, ఇళ్ల స్థలాలు, గృహలక్ష్మి పథకం వర్తింపు కోసం సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కళాకారులకు ప్రత్యేక కాలనీని ఏర్పాటు చేస్తానన్నారు. మళ్లీ గెలిపిస్తే మరిన్ని మంచిపనులు చేస్తానని పేర్కొన్నారు. మన ఊరు.. మన భవిష్యత్ మన చేతుల ఉందని మంచి నాయకుడిని ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. అన్నివర్గాల మేలు కోసం తపిస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించాలని, కారుగుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. ఇక్కడ నగరపాలక మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మూల విజయారెడ్డి, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, నాయకులు కౌశికహరి, కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, మునిందర్, దామోదర్‌రెడ్డి, నాయకులు అడ్డాల రామస్వామి, వెగోళపు ఎనివాస్, కాల్వ శ్రీనివాస్, తోట వేణు, ముప్పిడి సత్యప్రసాద్, జహిద్‌పాషా, బొబ్బిలి సతీశ్, వెంకటేశ్, అయిలయ్య ఉన్నారు. నాయకులు పీటీ స్వామి, మాదాసు రామ్మూర్తి, పీఎస్ అమరేందర్, తానిపర్తి గోపాల్‌రావు, వంగ శ్రీనివాస్‌గౌడ్, నారాయదణదాసు మారుతి, ముప్పిడి సత్యప్రసాద్, కళా సంస్థల బాధ్యులు దామెర శంకర్, మేజిక్ రాజా, సంకె రాజేశ్, సోగాల వెంకటి, కుమార్, కుమార్‌యాదవ్ ఉన్నారు.

## సోషల్ మీడియా ప్రచారంపై నిఘా పెట్టాలి

- పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్



పెద్దపల్లి, నవంబర్ 6: సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారంపై గట్టి నిఘా పెట్టాలని పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ ఎన్నికల అధికారులకు సూచించారు. సునిశితంగా పరిశీలించి కోడ్ ఉల్లంఘనపై కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని రిటర్నింగ్, ఇతర అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం పరిధిలో సామాజిక మాధ్యమాల వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ఎప్పటిప్పుడు నిశితంగా పరిశీలించాలన్నారు. సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా అభ్యంతరకరమైన పోస్టులు, అపోహలు వ్యాప్తి, ఎన్నికల కోడ్ ఉల్లంఘనల, అనుమతి లేకుండా ప్రచారం చేసే వీడియో, ఆడియోలను రిటర్నింగ్ అధికారులు పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది అభ్యర్థులకు అనుకూలంగా పోస్టులు పెడితే శాఖా పరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. నవంబర్ 15న అభ్యర్థుల తుది జాబితా వస్తుందని ఆరోజు అభ్యర్థులకు ఓటరు జాబితాలు అందించాల్సి ఉంటుందని, రిటర్నింగ్ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న ఓటర్ నమోదు ఫారాలనును త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో రిటర్నింగ్ అధికారులు జే అరుణశ్రీ, మధుమోహన్ హనుమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### అనుమతులు తప్పనిసరి..

జ్యోతినగర్, నవంబర్ 6: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందునా ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, వాట్సప్ యాప్, యూట్యూబ్, ట్విట్టర్, తదితర సామాజిక మాధ్యమాల్లో ప్రచారానికి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుంచి అనుమతి తీసుకోవాలని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నోడల్ అధికారి డాక్టర్ వీ రవీందర్‌రెడ్డి రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ జే అరుణశ్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్నెట్ బేస్డ్ మీడియా, వెబ్‌సైట్‌లలో, సోషల్ మీడియాలలో వచ్చే ఎన్నికల ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.